క్లుప్తంగా

తైక్వాండో రిఫరీ పరీక్షల్లో నంద్యాల వాసుల ప్రతిభ

నంద్యాల(న్యూటౌన్): న్యూ ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 3 నుంచి 5వ తేదీ వరకు విజయనగరంలో జరిగిన నేషనల్ రిఫరీ బ్లాక్ బెల్ట్ టెస్ట్ సెమినార్‌లో నంద్యాల, కర్నూలు ఉమ్మడి జిల్లాల క్రీడాకారులు ప్రతిభ చాటినట్లు ఉమ్మడి జిల్లాల సెక్రటరీ మాస్టర్ అబ్దుల్‌మజీద్ బుధవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాల నుంచి ఐదుగురు రిఫరీలు, పది మంది బ్లాక్ బెల్ట్ టెస్టులో పాల్గొన్నారు. రెఫరీ కోర్సు చేసిన క్రీడాకారులు రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయిలో జరిగే తైక్వాండో చాంపియన్‌షిప్‌లో రెఫరీలుగా పాల్గొనేందుకు అర్హత సాధించినట్లు చెప్పారు.

భక్తిశ్రద్ధలతో ఆరాధనోత్సవాలు

నంద్యాల(వ్యవసాయం): స్థానిక కల్పనా సెంటర్‌లోని శ్రీకాశిరెడ్డి నాయన ఆశ్రమంలో కాశినాయన గురువు అధిరాజస్వామి ఆరాధన మహోత్సవం బుధవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేదపండితుడు సుబ్బశాస్త్రి ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు చేపట్టారు.

మూడవసారి ప్రధానిగా మోదీ

నంద్యాల(వ్యవసాయం): ఈ ఎన్నికల్లో విజయం సాధించి మూడవ సారి ప్రధానిగా మోదీ ప్రమాణ స్వీకారం చేస్తారని బీజేపీ మైనార్టీ మోర్చ జాతీయ ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఇబ్రహీం పేర్కొన్నారు. బుధవారం స్థానిక పార్లమెంటరీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.

రెడ్‌క్రాస్ సేవలు స్ఫూర్తిదాయకం

నంద్యాలటౌన్: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సేవలను స్ఫూర్తిగా తీసుకుని యువత సమాజ సేవలో భాగం కావాలని జిల్లా వైద్యారోగ్యాధికారి డాక్టర్ వెంకటరమణ సూచించారు. బుధవారం స్థానిక సర్వజన ఆసుపత్రిలో అంతర్జాతీయ రెడ్ క్రాస్ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రసాదరావు, ఎడీఎంఓ డాక్టర్ శిరీష, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి, వైస్ చైర్మన్ మారుతీ కుమార్ హెన్రీడ్యూనాట్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి రోగుల సహాయకులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు.

29.08 మి.మీ. వర్షపాతం నమోదు

ఉయ్యాలవాడ : మండలంలో మంగళవారం రాత్రి గాలివాన బీభత్సం సృష్టించింది. 29.08 మి.మీ వర్షపాతం నమోదైందని అధికారులు తెలిపారు. సాయంత్రం ఉన్నట్లుండి మేఘావృతమై ఉరుములు, మెరుపులతో కూడిన మోస్తరు వర్షం కురిసింది. ఎండ తీవ్రతతో రెండు నెలలుగా ఉక్కపోతతో అల్లాడిన జనానికి ఈ వర్షం కాస్త ఉపశమనం కలిగించింది.

కుట్రల టీడీపీకి ఓటుతో బుద్ధి చెప్పండి

రుద్రవరం: కుట్రలు,కుతంత్రాలతో సంక్షేమం, అభివృద్ధికి అడ్డుపడుతున్న టీడీపీ నాయకులకు ఓటు అనే అస్త్రంతో బుద్ధి చెప్పాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల బిజేంద్రారెడ్డి ప్రజలను కోరారు. బుధవారం జలవనరుల శాఖ ప్రభుత్వ సలహాదారు గంగుల ప్రభాకర్‌రెడ్డి, పుట్లాలమ్మ క్షేత్ర చైర్మన్ గంగుల మనోహర్‌రెడ్డి, ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, పార్టీ నాయకుడు భూమా కిశోర్‌రెడ్డి ,విజయ డెయిరీ డైరెక్టర్ గంగుల విజయసింహా రెడ్డి, గంగుల భరత్ కుమార్ రెడ్డితో కలిసి మండలంలోని మందలూరు,చందలూరు,చిలుకలూరు, పేరూరు, మాచినేనిపల్లె, బి.నాగిరెడ్డిపల్లె, కొండమాయపల్లె, రుద్రవరం గ్రామాల్లో రోడ్ షో నిర్వహించారు. కార్యక్రమానికి ఆయా గ్రామాల్లో ప్రజల నుంచి భారీ స్పందన లభించింది. ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చానని చెప్పారు. రోడ్లు, మంచినీటి సమస్య పరిష్కారం తదితర వాటినన్నింటినీ పరిష్కరించినందునే మళ్లీ ఓట్లు అడగుతున్నామని తెలిపారు. మరోసారి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. మాయ మాటలు చెప్పే టీడీపీ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు.


రోడ్‌షోలో మాట్లాడుతున్న గంగుల బిజేంద్రారెడ్డి


చాగలమర్రిలో ఓటు అభ్యర్థిస్తున్న సిద్ధార్థరెడ్డి

ఆళ్లగడ్డ: ఈ నెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ప్రకటించిన మేనిఫెస్టో ఆయన అధికార దాహాన్ని తెలియజేస్తుందని, జగనన్న ప్రకటించిన మేనిఫెస్టో నిరుపేద ప్రజల ఆకలి తీర్చేదని నంద్యాల వైఎస్సార్‌సీపీ నాయకుడు సిద్ధార్థరెడ్డి , జిల్లా జేసీఎస్ కో-ఆర్డినేటర్ షేక్.బాబులాల్ అన్నారు. బుధవారం చిన్నమకానం, శివాలయం, ఖల్లగడ్డ, గుంతపాళెం వీధుల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా గంగుల బిజేంద్రారెడ్డి, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని కోరారు.

ప్రచారం..


ఆళ్లగడ్డలో ప్రచారం చేస్తున్న నాయకులు

ఆళ్లగడ్డ: అధికారమే పరమావధిగా మాయల మరాఠి చంద్రబాబునాయుడు రూపొందించిన మేనిఫెస్టో చూసి మోసపోవద్దని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు దామోదర్‌రెడ్డి కోరారు. బుధవారం పట్టణంలోని కొత్త మసీదు ప్రాంతంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నాయబ్‌రసూల్, నజీర్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి జగనన్నకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.


తుడుమలదిన్నెలో ఓటు అభ్యర్థిస్తున్న ఎంపీపీ బుడ్డా భాగ్యమ్మ


తుడుమలదిన్నెలో ప్రచారం చేస్తున్న గంగుల అవంతికా రెడ్డి

ఉయ్యాలవాడ : సంక్షేమమే అజెండాగా పాలన సాగిస్తున్న జగనన్నను సీఎంగా కొనసాగించుకునేందుకు మరోసారి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని ఎంపీపీ బుడ్డా భాగ్యమ్మ, గంగుల అవంతికారెడ్డి, పోచా శృతి కోరారు. బుధవారం మండలంలోని తుడుమలదిన్నె గ్రామంలో వారు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

వైఎస్సార్ సీపీలో చేరిక

నంద్యాల టౌన్: పట్టణానికి చెందిన మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి ముల్లా ఖాజాహుసేన్ బుధవారం ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిశోర్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీ నేత గన్నీ కరీం ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ చేరారు. నాయకులు సోహెల్ రాణా, మహబూబ్ బాషా పాల్గొన్నారు.


ఎమ్మెల్యే శిల్పాతో ముల్లా ఖాజా హుసేన్

కౌలు రైతు ఆత్మహత్య

గోస్పాడు: ఉరేసుకొని కౌలు రైతు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలోని సాంబవరం గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. రసూల్ (40) నాలుగు సంవత్సరాలుగా మిరప, వరి పైర్లను ఏడు ఎకరాలు కౌలుకు తీసుకొని సాగు చేస్తుండేవాడు. ఈ క్రమంలో పంటల సాగుకు అప్పులు చేశాడు. సక్రమంగా పంటలు పండక అప్పులు తీర్చే మార్గం కనిపించక ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నాగార్జునరెడ్డి వివరించారు.

గంజాయి పట్టివేత

ఆత్మకూరు: శ్రీశైలంలోని ఎస్టీ కాలనీ వద్ద గ్రామానికి చెందిన బొడ్డపాటి మల్లికార్జున గంజాయి అమ్ముతుండగా సీఐ ప్రసాద్‌రావు, సిబ్బంది ఏఎస్ఐ గురవయ్య, సుంకన్న, రఘునాథుడు, బాలకృష్ణ, మహేష్, శివమహేంద్ర రెడ్డి పట్టుకున్నామన్నారు. అతని వద్ద ఉన్న 105 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు పంపినట్లు సీఐ తెలిపారు.

ఫ్యాన్‌కు ఓటు.. భవిష్యత్‌కు మలుపు


దీబగుంట్లలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే శిల్పా రవి

నంద్యాల టౌన్: పేద, మధ్య తరగతి ప్రజల బంగారు భవిష్యత్ కోసం ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి జగనన్నను ముఖ్యమంత్రిగా కొనసాగించుకుందామని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్‌రెడ్డి కోరారు. బుధవారం పట్టణంలోని 41వ వార్డులో విస్తృతంగా పర్యటించి ఓటు అభ్యర్థించారు. కౌన్సిలర్ పున్నా రాజేశ్వరి, పట్టణ అధ్యక్షుడు పున్నా శేషయ్య ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. మోసపూరిత వాగ్దానాలతో మీ వద్దకు వస్తున్న టీడీపీ నాయకులను నమ్మొద్దని కోరారు. అందరికీ మేలు చేస్తున్న జగనన్నను గెలిపించేందుకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేయాలని కోరారు. మిద్దె శివరాం, పున్నా వెంకటేశ్వర్లు, చెన్నా శ్రీనివాసులు, గఫూర్, బాలవెంకటసుబ్బయ్య, ఆకుల వెంకటేశ్వర్లు, రహంతుల్లా, స్వామిదాసు, వెంకటాద్రి, పబ్బు తులసి కృష్ణ, మోహన్, శేషఫణి, మధుసూధన్, దాల్‌మిల్ అమీర్ పాల్గొన్నారు.

గోస్పాడు: రాష్ట్రంలో దిగజారుడు రాజకీయాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ చంద్రబాబు ఎన్నికల సమయంలో ప్రజల ముందుకు వస్తున్నారని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్ రెడ్డి అన్నారు. మండలంలోని దీబగుంట్ల గ్రామంలో బుధవారం రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డితో కలిసి బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేయాలని ఓటర్లను కోరారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పా



ఎమ్మెల్యే శిల్పా రవికి స్వాగతం పలుకుతున్న నాయకులు, వృద్ధురాలిని మద్దతు కోరుతున్న శిల్పా రవి

సంక్షేమ ప్రభుత్వానికి మద్దతివ్వండి

నంద్యాల టౌన్: అన్ని వర్గాల ప్రజలకు మంచి చేస్తున్న జగనన్నకు అడ్డుపడిన చంద్రబాబుకు రానున్న ఎన్నికల్లో ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని, అలాగే సంక్షేమాభివృద్ధికి కృషి చేస్తున్న వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు ఎమ్మెల్యే శిల్పా రవి, ఎంపీ పోచాను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని నాగిని రవి సింగారెడ్డి, శిల్పారెడ్డి, ధరణి రెడ్డి కోరారు. బుధవారం పట్టణంలోని 37వ వార్డు నందమూరినగర్, సంజీవనగర్ ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

నంద్యాల(అర్బన్): వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించారని, సంక్షేమం ఆగిపోకుండా ఉండాలంటే వైఎస్సార్‌సీపీకి మరోసారి మద్దతు ఇవ్వాలని శిల్పా నాగిరెడ్డి, ఆమె సోదరి ధరణిరెడ్డి కోరారు. బుధవారం మండలంలోని మిట్నాల గ్రామంలో ప్రచారం చేశారు.


ప్రచారం చేస్తున్న నాగినిరెడ్డి, శిల్పారెడ్డి